

వివరాలు మెయిన్‌లో

**నల్లగొండను బత్తాయి సాగులో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం**


ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
ఆదివారం | 14 జూన్ , 2026 | పేజీలు : 06

# ప్రైవేటు స్కూళ్ల దోపిడీ ఆగేనా..!

### ఫీజుల మోత..పుస్తకాల వ్యాపారం..
### విద్యా ప్రమాణాల అమలు ఎక్కడ..?
### బస్సుల్లో భద్రత ఎంత..! పర్యవేక్షణ ఉండేనా..?




**ప్రజాపక్షం/నకిరేకల్:** కొత్త విద్యా సంవత్సరం ప్రారంభానికి సమయం ఆసన్నమైంది.విద్యార్థులు కొత్త పుస్తకాలు,యూనిఫాంలతో పాఠశాలలకు వెళ్లేందుకు సిద్ధమవుతుండగా, తల్లిదండ్రులు మాత్రం ప్రైవేటు పాఠశాలల ఫీజుల భారం,అదనపు వసూళ్లు, పుస్తకాల కొనుగోళ్లు,రవాణా చార్జీలను తలచుకుని ఆందోళన చెందుతున్నారు. విద్య సేవగా ఉండాల్సిన చోట వ్యాపార ధోరణి పెరుగుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పిల్లల భవిష్యత్తు కోసం ఎంతటి కష్టానికైనా సిద్ధపడే తల్లిదండ్రుల పరిస్థితిని కొందరు విద్యాసంస్థలు ఆదాయ మార్గంగా మార్చుకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్స్ విక్రయాలు జరిగినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో,ఈ విద్యా సంవత్సరంలోనైనా విద్యాశాఖ ముందస్తు చర్యలు చేపడుతుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.




ప్రైవేటు స్కూల్స్ ఫీజుల దోపిడీ.. నకిరేకల్ పట్టణంలో సుమారు 18కు పైగా ప్రైవేటు పాఠశాలలు ప్రాథమిక స్థాయి నుంచి పదో తరగతి వరకు విద్యను అందిస్తున్నాయి. కట్టంగూర్,శాలిగౌరారం,కేతపల్లి తదితర మండలాల నుంచి కూడా వందలాది మంది విద్యార్థులు ఇక్కడి పాఠశాలల్లో చదువుతున్నారు. నర్సరీ నుంచి పదో తరగతి వరకు అడ్మిషన్ ఫీజు,పరీక్షల ఫీజు,ట్రాన్స్‌పోర్ట్ ఫీజు,స్టడీ మెటీరియల్ పేర్లతో భారీగా వసూళ్లు జరుగుతున్నాయనే విమర్శలు ఉన్నాయి.కొన్ని పాఠశాలల్లో నర్సరీ నుంచి పదో తరగతి వరకు సుమారు రూ.20 వేల నుంచి సుమారు రూ.50 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

**కలర్ బ్రోచర్లు.. ఆకర్షణీయ పేర్లు..వాస్తవం ఏంటి..?**

అడ్మిషన్ల కోసం టాలెంట్, టెక్నో, కాన్సెప్ట్, కిడ్స్ తదితర ఆకర్షణీయ పేర్లతో రంగురంగుల బ్రోచర్లు,భారీ ప్రచారాలతో తల్లిదండ్రులను ఆకట్టుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే ప్రచారంలో చూపిస్తున్న స్థాయిలో మౌలిక వసతులు ఉన్నాయా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొన్ని పాఠశాలల్లో ఇరుకైన తరగతి గదులు, పరిమిత స్థలం, సరైన ఆటస్థలాలు లేకపోవడం,గ్రంథాలయాలు, ప్రయోగశాలలు,మరుగుదొడ్లు నామమాత్రంగా ఉండటం వంటి విమర్శలు ఉన్నాయి.

**బస్సుల్లో భద్రత ఎంత..!**

పాఠశాలలకు విద్యార్థులను తరలించే బస్సులు, వ్యాన్ల భద్రతపై కూడా ఆందోళన వ్యక్తమవుతోంది. సీట్ల సామర్థ్యానికి మించి విద్యార్థులను తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేని వాహనాలు రోడ్డుపై తిరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. కొందరు స్కూల్ బస్సు డ్రైవర్లు నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతున్నారని గ్రామీణ ప్రాంతాల ప్రజలు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థుల ప్రాణ భద్రత విషయంలో రాజీ ఉండకూడదని వారు స్పష్టం చేస్తున్నారు.

**ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**




ప్రభుత్వ నిబంధనలను ఏ ప్రైవేటు పాఠశాల ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకుంటామని మండల విద్యాశాఖ అధికారి మేక నాగయ్య తెలిపారు. పాఠశాల ఆవరణలో పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్,స్టేషనరీ వస్తువుల విక్రయం నిర్వహించినట్లు గుర్తిస్తే వాటిని స్వాధీనం చేసుకుని సంబంధిత యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. విద్యా సంస్థలు నిబంధనలకు లోబడి పనిచేయాల్సిందేనని స్పష్టం చేశారు.

# పైసలు ముట్టనిదే... ఫైల్ కదలదు

### సాదా బైనామాల సాగదీత...
### అధికారుల చుట్టూ రైతుల ప్రదక్షిణలు

**ప్రజాపక్షం/సూర్యాపేట :** తహశీల్దార్ కార్యాలయాల్లో పైసలు ముట్టనిదే ఫైల్ కదలని పరిస్థితులు నెలకొన్నాయి. భూమి కొనుగోలు లేదా అమ్మకాలు ఎలాంటి అధికారిక రిజిస్ట్రేషన్లు లేకుండా తెల్లకాగితంపై (సాదా కాగితంపై) కొనుగోలు, అమ్మకందారుల మధ్య జరిగిన ఒప్పంద పత్రాల ఆధారం చేసుకొని పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేసేందుకు ప్రభుత్వం సాదాబైనామా తీసుకవచ్చింది. 2020వ సంవత్సరం నాటికి ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న రైతులకు క్రమబద్దీకరించి పట్టాదారు పాసుబుక్‌ను జారీ చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం అందరికి తెలిసిందే. అర్హులైన రైతులకు నిబంధనలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో విచారణ చేసి పాసుబుక్‌లు జారీ చేయాల్సిన రెవెన్యూ అధికారులు సాగదీస్తున్నారు. దీనితో రైతులు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

సూర్యాపేట జిల్లావ్యాప్తంగా 2020లో దాఖలైన సాదాబైనామా దరఖాస్తులు దాదాపు 81,628 పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల ప్రభుత్వం వీటిని పరిష్కరించి అర్హులైన రైతులకు పట్టాదారు పాసుబుక్‌లు జారీ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించింది. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని రెవెన్యూ అధికారులు అమ్మిన వారికి కొన్న వారికి నోటీసులు అందజేసి క్షేత్రస్థాయిలో భూమి అమ్మకం కొనుగోలు సక్రమమేనా అన్న విషయం తెలుసుకొని సమీపంలోని ముగ్గురు రైతుల వాంగ్మూలం తీసుకొని నివేదికను మండల తహశీల్దార్‌కు అప్పగించాల్సి ఉంది. వీరు అందజేసిన నివేదిక ఆధారంగా ఆన్‌లైన్‌లో డివిజనల్ స్థాయి రెవెన్యూ అధికారికి పంపడం జరు గుతుంది. అనంతరం ఆయన ధృవీకరించి ఆమోదం తెలపడంతో భూ భారతి పోర్టల్‌లో వివరాలను నమోదు చేసి కొత్త పట్టాదారు పాసుబుక్‌ను జారీ చేయాల్సి ఉంది. ఇంతవరకు బాగానే ఉన్నా ఆయా మండలాల్లోని రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణకు వచ్చేందుకు రైతుల నుండి డబ్బులను డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి ఫైల్‌కు రూ.10వేలు ఇస్తేనే ఫైల్ ముందుకు కదులుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఇదిలా ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలన అనంతరం తహశీల్దార్‌కు నివేదిక అందజేసిన తరువాత కూడా పాసుబుక్ జారీలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు ఉన్నతాధికారులు రైతులను డబ్బులు ఇవ్వాలని నేరుగా డిమాండ్ చేయ కుండా భూభారతి పోర్టల్ ఆపరేటర్లను అడ్డం పెట్టుకొని అక్రమ వసూళ్ళ దందాకు పాల్పడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాసుబుక్ జారీకి కనీసం రూ.25వేలు ముట్టజెప్పాల్సి వస్తుందని వాపోతున్నారు. తుంగతుర్తి, కోదాడ, హుజూర్‌నగర్ నియోజక వర్గాల్లో అధికారులు సాదాబైనామాను సాగదీస్తూ తమ వసూళ్ళ పర్వాన్ని యద్ధేచ్ఛగా కొనసాగిస్తున్నారని రైతులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తమను ఇబ్బందులకు గురిచేయకుండా సాదాబైనామా ద్వారా పట్టాదారు పాసుబుక్‌లు జారీ చేయాలని రైతులు కోరుతున్నారు.





## మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి పబ్లిక్ టాయిలెట్స్ (మరుగుదొడ్ల) నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌బిఎం నిధులు పది లక్షల రూపాయలతో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్‌రెడ్డి, కౌన్సిలర్లు యారవ లక్ష్మి, శ్రీకాంత్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన మైథిలి



**ప్రజాపక్షం/నడిగూడెం:** మండలంలోని సిరిపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండల టాఫర్‌గా నిలిచిన బొమ్మిడి మైథిలి బాసర ట్రిపుల్ ఐటిలో సీటు సాధించినట్లు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డ్రా ఉపేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్పోరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉచిత విద్యబోధన కొనసాగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.

## సోమిరెడ్డి వీరారెడ్డి మృతి బిఆర్‌ఎస్‌కు తీరనిలోటు

**ప్రజాపక్షం/మునగాల:** సోమిరెడ్డి వీరారెడ్డి మృతి బిఆర్‌ఎస్ పార్టీకి తీరనిలోటు అని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, మిర్యాలగూడెం మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డిలు అన్నారు. శనివారం మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామంలో సోమిరెడ్డి వీరారెడ్డి సంతాప సభలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరారెడ్డి ఆకాల మరణం మనందరికి తీవ్ర విషాదమన్నారు. ఈ కార్యక్రమంఓ బిఆర్‌ఎస్ నాయకులు తొగరు రమేష్, సుంకరి అజయ్‌కుమార్, కందిబండ సత్యనారాయణ, గడ్డం లింగయ్య, ఉడుం కృష్ణ, నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఒక్క టీకాతో పశువుల్లో గురక వ్యాధికి సంపూర్ణ చెక్



**ప్రజాపక్షం/కోదాడ:** తొలకరి వర్షాలకు పశువులకు సోకే గురక అంటు వ్యాధుల నివారణకు టీకాలను ప్రారంభించిన అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.పెంటయ్య అన్నారు. తొలకరిలో కురిసే వర్షాలకు అప్పుడే మొలిచిన గడ్డి పిలకలను చూడగానే వేసవి అంతా మండుటెండల్లో వచ్చి పశుగ్రాసం కోసం ఆవురావురామంటూ ఎదురుచూస్తున్న పశువులు అబగా తినడానికి ప్రయత్నిస్తామని అలా తినే కనుమలో గడి మొలకలతో పాటు మట్టి రేణువులలో ఉన్న బాక్టీరియా కూడా గడ్డి ద్వారా కడుపులోకి వెళ్లి అతి ప్రమాదకరమైన గురక వ్యాధిని కలిగిస్తుందని అన్నారు. వ్యాధి సోకిన పశువు, అధిక జ్వరం , పొట్ట ఉబ్బి, మేత మేయక, గొంతుఉ దగ్గర కండరాలు వాపు వచ్చి శ్వాస ఆడక గురకగా మారి సకాలంలో వైద్యం అందకపోతే చనిపోయే ప్రమాదం ఉంది. ఈ గురక వ్యాధి బలంగా అరోగ్యంగా ఉన్న గేదెలు, తెల్ల పశువులు, గొర్రెలు, మేకల్లో సోకే అవకాశం ఉంది. టీకా కార్యక్రమంలో వెటర్నరి అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సురేంద్ర, సిబ్బంది సాయికృష్ణ, చంద్రకళ, సాగర్ పాల్గొన్నారు.

## మాస శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కల్యాణం



**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** మేళ్లచెరువులో దక్షణ కాశీగా విరాజిల్లుతున్న శ్రీ ఇష్టకామేశ్వరి సమేత స్వయంభు శ్రీ శంభు లింగేశ్వరస్వామి వారి దేవస్థానంలో పుష్యమాసం మానస శివరాత్రి సందర్భంగా ఉదయం మాహన్యాస పూర్వక రుద్రాభిషేకం అనంతరం శ్రీ స్వామివారికి మాస కళ్యాణం ఆలయ అర్చకులు అత్యంత వైభవంగా జరిపించారు. అనంతరం ఆలయ అర్చకులు మాస శివరాత్రి వివరిస్తూ ప్రతి నెల అమావాస్యకు ముందు వచ్చే కృష్ణపక్ష చతుర్ధశిని మాస శివరాత్రిగా జరుపుకుంటారని అలాగే ప్రతినెల శివాలయంలో స్వామి వారికి అమ్మవారికి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తారని వివరించారు.అనంతరం నీరాజనం మంత్రపుష్పము, భక్తులకు తీర్థప్రసాద వియోగం జరిగింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి నాగేల్ల శంభిరెడ్డి, ఉత్సవ కమిటి మాజీ చైర్మన్, సభ్యులు పెండ్లీ లచ్చయ్య, బుస్స రామారావు, ఆలయ అర్చకులు కొంకపాక శివ విష్ణువర్ధన్ శర్మ, ధనుంజయశర్మ, సాయి మహేష్ శర్మ, దేవాలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ఖమ్మం జిల్లాలో బాలికపై అత్యాచారం జరిపి హత్యాయత్నం చేసిన మానవ మృగం మహమ్మద్ గౌస్‌పాషాను కఠినంగా శిక్షించాలని బిసి, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బాలికపై జరిగిన దామనకాండను నిరసిస్తూ శనివారం నేరేడుచర్ల ప్రధాన కూడలిలో బిసి, ఎస్సీ, ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఇలాంటి నేరాలకు పాల్పడ్డ నిందితులకు సరైన శిక్ష పడకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని అన్నారు. నిందితులకు సరైన శిక్ష పడితే ఇలాంటి సంఘటనలు మళ్లి జరగవన్నారు. కేసు తొందరగా విచారణ జరగాలంటే పాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టాల మాదిరి బిసి అట్రాసిటి చట్టాలు రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు ధనుంజయనాయుడు, జింకల భాస్కర్, సరికొప్పుల నాగేశ్వరరావు, చిలకరాజు శ్రీను, కొమ్రాజు వెంకట్, ఇంజమూరి మల్లయ్య, పల్లెపంగు నాగరాజు, వాస పల్లయ్య, బత్తిని శ్రీనివాస్, రెడ్డిపల్లి బిక్షం, బండి శ్రీనివాస్, గోలి వెంకట్, రెడ్డిపల్లి రాంప్రసాద్, కాపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వార్డుల ప్రజల స్మశాన వాటిక కష్టాలు తీర్చాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణ పరిధిలోని ఈదులగూడెం స్మశాన వాటిక స్థలాన్ని ప్రహరీ గోడ లేని అదనపు అవకాశంగా తీసుకుని స్థానిక రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకుంటున్నా మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం విచారకరమని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లేష్ , పట్టణ కార్యదర్శి గౌతమ్‌రెడ్డిలు విమర్శించారు. శనివారం సీపీఎం నాయకత్వ బృందంతో కలిసి ఈదులగూడెం శ్మశాన వాటికను వారు సందర్శించి అక్కడి సౌకర్యాల కొరతను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ డీఈతో ఫోన్ లో మాట్లాడి పనుల జాప్యంపై నిలదీశారు. ఈదులగూడెం, రాంనగర్, బంధం ఏనే కాలనీ, హౌసింగ్ బోర్డ్, అగ్రిగోల్డ్ కాలనీ, ఇందిరమ్మ కాలనీల వాసులు అంత్యక్రియల కోసం 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న షాబూనగర్ శ్మశాన వాటికకు పోవాల్సిన నరక యాతనను వివరించారు. గతంలో మంజూరైన రూ.76 లక్షల నిధులను మళ్లించిన అధికారులపై విచారణ జరపాలని కోరారు. చితి రక్షణకు ఫైర్ గార్డ్స్, మహిళలకు ప్రత్యేక స్నానాల గదులు, నీటి సౌకర్యం యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి, రమణారెడ్డి, శ్మశాన వాటిక సొసైటీ ప్రతినిధులు పాపారావు, అచ్చాలు, జనుపాల శ్రీనివాస్, పి. సైదులు, వెంకన్న, కోటయ్య, ఎం. సైదులు తదితరులు ఉన్నారు.

## నార్కొటిక్ డాగ్ రోలెక్స్ తనిఖీలు



**ప్రజాపక్షం/పాలకవీడు:** గంజాయి లాంటి మాదకద్రవ్యాల నిర్మూలన గుర్తింపే లక్ష్యంగా మాదకద్రవ్యాల నిర్మూలన గుర్తింపే లక్ష్యంగా నార్కొటిక్ డాగ్ రోలెక్స్‌తో మండల కేంద్రంలో హోటల్స్, టీ దుకాణాలు, మెడికల్ దుకాణాలు, కూరగాయల దుకాణాలు, పాఠశాల ప్రాంగణాలు, సిమెంట్ ఫ్యాక్టరీ ట్రాన్స్‌ఫోర్టు అడ్డాలు, బహిరంగ ప్రదేశాల్లో తనిఖీలు, సోదాలు నిర్వహించామని అన్నారు. ప్రస్తుత సమాజంలో గంజాయి లాంటి మాదకద్రవ్యం మన యువతని సమాజాన్ని పట్టి పీడిస్తుందని దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉండాలన్నారు. దీనిలో భాగంగానే విస్తృత తనిఖీలు నిర్వహించామని, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం పోలీస్ వారికి ఇవ్వాలని సూచించారు.

## సంఘబంధ, అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మండల పరిధిలోని మేడారం గ్రామంలో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, ఎంపిడివో సోమసుందర్‌రెడ్డి, ఎంపీవో నాగరాజు, సంఘబంధ, అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో 22 లక్షల రూపాయల ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులతో గ్రామంలో సంఘబంధ, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. నిర్ణిత గడువు లోగా భవనాలను పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పారేపల్లి సత్యనారాయణ, కల్లురూ సర్పంచ్ చలసాని మంజుల శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు, కట్టా కృష్ణారావు, మామిడి వెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్మన్ విజయలక్ష్మి నర్సింహా పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అవగాహన

**ప్రజాపక్షం/దేవరకొండ;** ఎస్‌బిఐ ఆర్‌బివో నల్గొండ వారి ఆధ్వర్యంలో సైబర్ మోసాల పట్ల శనివారం దేవరకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌బిఐ ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎస్‌బిఐఎస్‌యూహెచ్‌సి ఓబిసి నల్గొండ ఏవో మాడిల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్‌విటి మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, ఆర్‌బిఐ లేదా ఇతర సంస్థల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్ ఎస్‌ఎంఎస్‌లు లింకులు నమ్మి ఓటిపి, సివివి పాస్వర్డ్ వంటి వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. ఏదైనా అనుమానాస్పద లావాదేవీలు జరిగినట్లయితే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్, సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని వెంటనే దగ్గరలో ఉన్న బ్యాంక్‌లో సంప్రదించాలని అన్నారు. ఈకార్యక్రమంలో విశ్వనాథ్, ఆర్‌బివో చీఫ్ మేనేజర్ ప్రీతి, బీమ్‌సింగ్, వెంకట్‌రాం, చరణ్, సోమ, మణిదీప్, నాగార్జున, కృష్ణ, శ్రీకాంత్, శరత్ పాల్గొన్నారు.



# అమృత్ 2.0 నిధులతో మిర్యాలగూడ పట్టణ రూపురేఖలు మారనున్నాయి

## పనుల ప్రగతిపై ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సంతృప్తి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఆధునిక సాంకేతిక ప్రమాణాలతో మిర్యాలగూడ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు అమృత్ 2.0 పథకం కింద మంజూరైన కోట్లాది రూపాయల నిధులను పకడ్బందీగా వినియోగిస్తున్నట్లు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వెల్లడించారు. పట్టణంలో ముమ్మరంగా సాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్‌లైన్ నెట్‌వర్క్ పనులను, తాగునీటి సరఫరా ఆధునికీకరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇంజనీరింగ్ సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. పనుల ప్రగతిని మ్యాపుల ద్వారా చూసి సాంకేతిక లోపాలు లేకుండా పనులు సాగాలని ఆదేశించారు.వార్డులలో డ్రైనేజ్ కనెక్షన్లు ఇచ్చే సమయంలో ఎక్కడా మురుగునీరు నిలిచిపోకుండా తగిన వాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని, ఇందులో భాగంగానే తాగునీటి ఎద్దడిని నివారించడానికి కొత్త ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణాలను అత్యంత వేగంగా పూర్తి చేయిస్తున్నామన్నారు. కాంట్రాక్ట్ సంస్థలు నిబంధనల ప్రకారం గడువు లోపు పనులను నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. ఈ ఆందోళన లేని ప్రగతి సమీక్షలో పబ్లిక్ హెల్త్ అధికారులు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, ఈఈ, డీఈ, ఏఈ, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# కోడిరెక్క శౌరి స్మరణ సభ

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ స్తంభం కోడిరెక్క శౌరి జ్ఞాపకార్థం వినోభానగర్ లో ఏర్పాటు చేసిన సంతాప సభకు నియోజకవర్గ నలుమూలల నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివచ్చాయి. స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి విచ్చేసి శౌరి భౌతిక చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి తమ గాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబ పెద్దను కోల్పోయిన భార్యాపిల్లలను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, గుత్తా అమిత్ రెడ్డిలు మాట్లాడుతూ శౌరి కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, ఎందరో యువ కార్యకర్తలకు మార్గదర్శిగా నిలిచిన నిస్వార్థ పరుడని కొనియాడారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య



ప్రజాపక్షం/నకిరేకల్: ప్రొఫసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం జడ్పీహెచ్ఎస్ చెరువు అన్నారం ఉపాధ్యాయ బృందం తేలువారిగూడెం, గార్లబాయిగూడెంలో ఇంటింటికి ప్రచార నిర్వహించారు.ఈ సందర్భంగా గార్లబాయిగూడెం సర్పంచ్ తేలు సత్తయ్య కరపత్రాలను ఆవిష్కరించారు.గ్రామంలోని బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ప్రధానోపాధ్యాయురాలు కందాల రమ మాట్లాడుతూ 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటిలింగం, సంపత్, కుంచం నగేష్, నరహరి, పుల్లయ్య, గ్రామ ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాపక్షం/అర్వపల్లి : మండలంలోని జాజిరెడ్డిగూడెం గ్రామ పంచాయితీ ఆవాస గ్రామమైన తుంగగూడెం గొల్లగూడెం గ్రామంలో నూతనంగా డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం గ్రామ సర్పంచ్ బింగి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధరూరి యోగానంద చార్యులు హాజరై మాట్లాడుతూ డ్రైనేజీలు నిర్మించడం ద్వారా పారిశుద్ధ్యం సక్రమంగా ఉండి రోగాలబారిన పడకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సిగ నసీర్ గౌడ్, ఉపసర్పంచ్ కమటం స్వర్ణలత రాజు, వార్డు మెంబర్లు మండల ప్రవీణ్, వల్లాల ఖాజా, వల్లం సైదులు, నోముల స్వాతి, అనిల్ పాల్గొన్నారు.



# ముగియని రోడ్డు, డ్రైనేజ్ పనులు

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: రాష్ట్రంలో వర్షాకాలం ముంచుకొస్తున్న తరుణంలో మిర్యాలగూడ పట్టణ ప్రజలు రాబోయే రోజుల్లో ఎలాంటి నరకయాతన పడకుండా ఉండేందుకు వీలుగా పెండింగ్‌లో ఉన్న రోడ్ల విస్తరణ, అసంపూర్తి డ్రైనేజ్ నిర్మాణ పనులను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సామాజిక నాయకుడు యండి.అంజద్ డిమాండ్ చేశారు. పట్టణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ వ్యాప్తంగా ప్రధాన రహదారుల విస్తరణ, మురుగునీటి కాలువల నిర్మాణాలు సుదీర్ఘ కాలంగా అసంపూర్తిగా నిలిచిపోవడం వల్ల నిత్యం వేలాది మంది ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే కొద్ది రోజుల్లోనే భారీ వర్షాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ అసంపూర్తి పనులు స్థానికులకు పెద్ద శాపంగా మారే ప్రమాదం ఉందన్నారు. వర్షపు నీరు సక్రమంగా ప్రవహించే మార్గం లేకపోవడంతో రోడ్ల పైనే భారీగా నీరు నిలిచిపోయి తీవ్ర అంతరాయం కలగడమే కాకుండా లోతట్టు ప్రాంతాలకు వరద ముప్పు పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల శాతాన్ని గణనీయంగా పెంచడమే ఏకైక లక్ష్యంగా విద్యాశాఖ రూపొందించిన 'బడిబాట' విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టే ఒక గొప్ప మహత్తర కార్యక్రమమని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్‌లు అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మిర్యాలగూడ మండల విద్యాధికారి ధీరావత్ ధర్మానాయక్‌తో కలిసి వారు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సంబంధించిన 'బడిబాట' నూతన ప్రచార కరపత్రాన్ని ముఖ్య అతిథులుగా హాజరై వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ధర్మానాయక్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృష్ణకాంత్ నాయక్, ఉపేందర్, తావుర్యా, జానయ్య, లక్ష్మణ్, బాషా, వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడికి సన్మానం

ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ : కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు మెరుగు మధు జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా బిసి యువజన సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల దీపెందర్,గౌరవ సలహాదారు పాముల అశోక్ ముదిరాజ్ మాట్లాడుతూ యువత సినిమాలను కేవలం వినోద సాధనంగా కాకుండా సమాజానికి మేలు చేసే అంశాలను గ్రహించే వేదికగా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బోళ్ల నాగరాజు,నారగోని వెంకట్,వనం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు

ప్రజాపక్షం/దేవరకొండ; వడ్డెరలను తిరిగి సంచార జాతులలో చేర్చుతూ జీవో నెంబర్ 10 విడుదల చేసిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి, సిఎం రేవంత్‌రెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, ఎంబిసి చైర్మన్ జైపాల్‌లకు వడ్డెర ప్రజానీకం తరుపున శనివారం రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గుంజా రేణుకనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. గత పది ఏళ్ల బిఆర్‌ఎస్ పాలనలో వడ్డెర జాతి నిర్లక్ష్యానికి గురయిందని ప్రజాపాలనలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ద్వారా డిఎన్‌టి సంచార జాతులకు ఇచ్చే బెనిఫిట్స్‌ను తెలంగాణ రాష్ట్రంలో వడ్డెర ప్రజలకు డిఎన్‌టి సంచార జాతులలో చేర్చుతూ వచ్చిన జీవోలో కీలక పాత్ర పోషించిన పల్లపు సమ్మయ్యకు వడ్డెరుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# నీటి విడుదల లోపు పూడిక తీయాలి

ప్రజాపక్షం/డిండి; డిండి ప్రాజెక్ట్ ఆయకట్టు ద్వారా రైతుల పొలాలకు త్వరలో నీటిని అందించనున్న నేపథ్యంలో శనివారం కాంగ్రెస్, సిపిఐ నాయకులు ప్రాజెక్ట్ మెయిన్ కెనాల్‌ను పరిశీలించారు. ఇటీవల డిండిలో నిర్వహించిన అఖిల పక్షపార్టీల నాయకులు, రైతుల సమావేశంలో డిండి ప్రాజెక్ట్ నీటి విడుదలకు ముందు మెయిన్ కెనాల్‌లో పేరుకుపోయిన మట్టిపూడిక తీసేందుకు తీర్మానించిన నేపథ్యంలో ఎక్కడెక్కడ ఆయిల్ పూర్తి స్థాయిలో మెయిన్ కెనాల్ ధ్వంసం అయిందో తక్షణ పనులు చేయాల్సిన అవసరం ఎక్కడ ఉందో అక్కడ త్వరితగతిన మరమ్మతులు చేయాలని అధికారులకు సూచించారు. నీటి విడుదల లోగా ప్రాజెక్ట్ మెయిన్ కెనాల్ లో పూడిక తీసి సిద్ధం చేయాలన్నారు. పరిశీలించిన వారిలో డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దీన్, కాంగ్రెస్ నాయకులు శశిధర్‌రెడ్డి, వర్క్ ఇన్ స్పెక్టర్ కర్నాకర్ తదితరులు ఉన్నారు.

# మబ్బు మహేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు


ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సూనెగూడెం గ్రామాభివృద్ధికి ప్రత్యేకంగా సహకరిస్తూ ముందుకు సాగుతున్న మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్‌కు గ్రామ ప్రజల తరుపున గ్రామ సర్పంచ్ గద్దాల ఉపేందర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భారత భవిష్యత్తు అనే గొప్ప సంకల్పంతో బండకొత్తపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం పాఠశాలకు కంప్యూటర్‌ను అందజేస్తామని తెలిపారు. అదే విధంగా గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ముందుకు వచ్చి విగ్రహ ఏర్పాటుకు సహకారం అందజేస్తామని తెలిపి గ్రామాభివృద్ధిలో తన వంతు బాధ్యతగా ముందుకు సాగుతున్నారని అన్నారు.

# గౌస్ పాషాను ఎన్‌కౌంటర్ చేయాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఖమ్మం జిల్లాలో 12 సంవత్సరాల మైనర్ బాలికపై అత్యాచారం చేసి దారుణంగా బిల్డింగ్ పైనుండి తోసేసిన నిందితుడు గౌస్ పాషాను గత సంఘటనల తరహాలోనే పబ్లిక్‌గా ఎన్కౌంటర్ చేసి చట్టం ముందు అందరూ సమానమేనని నిరూపించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని ఒక అపార్ట్మెంట్లో వాచ్మెన్ గా పనిచేస్తున్న కుటుంబానికి చెందిన బాలికను అదే అపార్ట్మెంట్‌లో నివసించే గౌస్ పాషా అనే వ్యక్తి దారుణంగా లోబరుచుకుని ఆపై బిల్డింగ్ పైనుండి కిందకు తోసేయడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ఈ కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి పోక్సో చట్టం కింద నిందితునికి కఠిన శిక్ష పడేలా చూడాలన్నారు.

# మందుబాబులకు అడ్డాగా ప్రాథమిక పాఠశాల

ప్రజాపక్షం/నేరేడుచర్ల: మందుబాబుల అగడాలు రోజు రోజుకి మితిమీరిపోతున్నాయి. శనివారం నేరేడుచర్ల పట్టణంలోని విద్యానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కాళీ మందు సీసాలు, వాటర్, కూల్‌డ్రింక్స్, బాటిళ్లు దర్శనమిచ్చాయి. దీంతో స్థానికులు మందుబాబులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలు చదువుకునే పాఠశాలలో ఇలాంటి పనులు చేయడం ఏంటని స్థానిక ప్రజలు మండి పడుతున్నా రు. వేసవి సెలవులు పూర్తయి సోమవారం నుండి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో ఇలాంటి చర్యలు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు వాపోతున్నారు. పాఠశాలలో ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యే క నిఘా ఉంచాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# అలీ కవిత పాన్ మరక

ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పీజీ తెలుగు మొదటి సంవత్సరం రెండో సెమిస్టర్ ఆధునిక కవిత్వం పాఠ్యాంశాల్లో నల్లగొండ పట్టణం మాన్యంచెల్కకు చెందిన కవి అలీ రాసిన పాన్ మరక కవిత చోటుచేసుకుందని అకడమిక్ తెలుగు కౌన్సిలర్,కవి,రచయిత పున్నమి అంజయ్య తెలిపారు.అలీ రాసిన పాన్ మరక కవితలో జీవం,జీవితం ఉన్నాయని,అందుకే ఆకవితకు పీజీ తెలుగు పాఠ్యాంశాల్లో చోటు దక్కిందని అన్నారు.ఇది జిల్లాకే గర్వకారణమని పేర్కొన్నారు.అలీ కవితతో పాటు ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఎన్. గోపి రాసిన రొట్టె,సాహిత్య అకడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ రాసిన నాలుగో కన్ను కవితలకు కూడా పాఠ్యాంశాల్లో స్థానం కల్పించినందుకు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలికి మగబిడ్డ జననం



ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అనాజీపురం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (ఎం.ఎల్.హెచ్.పి)గా సేవలందిస్తున్న డాక్టర్ చిప్పలపల్లి అనూష శనివారం మగబిడ్డకు జన్మనిచ్చినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ తెలిపారు. ఇమాంపేట నివాసి అయిన డాక్టర్ అనూషకు ఇది మొదటి కాన్పు అని తెలిపారు. పుట్టిన బాబు 2.5 కిలోల బరువుతో ఆరోగ్యంగా ఉన్నాడని ఆయన వివరించారు. బాబు జన్మించిన వెంటనే వేయాల్సిన తొలి టీకాలు వేసి, తల్లిపాలు ఇప్పించడం జరిగిందని, ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సురక్షితంగా కాన్పులు జరుగుతున్నాయి అనడానికి నిదర్శనమే వైద్యురాలు కూడా డెలవరీ కావడం అన్నారు. అన్ని ఆసుపత్రుల్లో ప్రభుత్వం మౌళిక సదుపాయాలు కల్పించినట్లు వివరించారు.

# బాల్యవివాహాల నిర్మూలన మనందరి బాధ్యత

ప్రజాపక్షం/మోతె : బాల్య వివాహాల నిర్మూలన మనందరి బాధ్యతని ఎంవిఎఫ్ ఆర్గనైజర్ లలిత అన్నారు. శనివారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రం2 సెంటర్‌లో ఏర్పాటు చేసిన కిషోర బాలికలకు అవగాహన కార్యక్రమంలో ఆమె హాజరై మాట్లాడారు. గ్రామంలో బడిఈడు పిల్లలే వరు బడి బయట ఉండవద్దన్నారు. చిన్నపిల్లలకు పెండ్లిలు చేయవద్దని కోరారు. ప్రేమల పేరుతో ఆడపిల్లలు మోసపోవద్దని, ఆగయిత్యాలు చేసే వారిపై ఫోక్సో కేసులు పెట్టడం జరుగుతుందని హెచ్చరించారు. కిషోర బాలికలు చదువుతోపాటు పొదుపును చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలెంటీర్లు పల్లెల లక్ష్మణ్, బొడ్డు సాలయ్య, అంగన్‌వాడీ టీచర్ పద్మ, మంగమ్మ, కిషోర బాలికలు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీలు కల్పించాలి



ప్రజాపక్షం/నకిరేకల్ :ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజులు,పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు,యూనిఫారాలపై ప్రత్యేక రాయితీలు కల్పించాలని కోరుతూ శనివారం టీయుడబ్ల్యుజె (ఐజేయూ) నాయకులు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతిపత్రం అందజేశారు.జర్నలిస్టు కుటుంబాలు పెరుగుతున్న విద్యా ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మొదటి విద్యార్థికి 75 శాతం,రెండో విద్యార్థికి 50 శాతం,మూడో విద్యార్థికి 30 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరారు.అలాగే విద్యా సామగ్రిపై కూడా ప్రత్యేక రాయితీలు అందించాలని విజ్ఞప్తి చేశారు.వినతిపై స్పందించిన ఎమ్మెల్యే వేముల వీరేశం,ఈ అంశాన్ని జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల సతీష్,నియోజకవర్గ అధ్యక్షుడు చెరుకు సతీష్, మండల అధ్యక్షుడు బెల్లి సాయికుమార్,ప్రధాన కార్యదర్శి గడగోజు రవీంద్రాచారి,ఉపాధ్యక్షుడు తూడి మోహన్,కోశాధికారి గోపి,కార్యదర్శి నరసింహ,సహాయ కార్యదర్శి సైదులు,ఎగ్జిక్యూటివ్ సభ్యులు రాజు, గోవర్ధన్,వంశీ పాల్గొన్నారు.

**టీయూడబ్ల్యూజే మండల కమిటీ సభ్యులకు సన్మానం**

ఇటీవల ఎన్నికైన టీయూడబ్ల్యూజేఐజేయూ నకిరేకల్ మండల కమిటీ సభ్యులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వీరేశం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# చిట్టీల పేరుతో పేదలకు మోసం..

## న్యాయం చేయాలని సర్పంచ్‌కు బాధితుల మొర



ప్రజాపక్షం/నార్కట్‌పల్లి: పేద ప్రజల సొమ్ముతో కొందరు పెద్ద మనుషులు చేతులు కలిపి కోట్లు రూపాయలు స్వాహా చేశారని చిట్టీల బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కూలీ పనులు, స్వీపింగ్, వంట పనులు,గొర్రెలుమేకలు కాయడం, హోటళ్లలో పనిచేసుకునే నిరుపేదలు తమ పిల్లల పెళ్లిళ్లు,చదువుల కోసం దాచుకున్న సొమ్మును చిట్టీల సైదులు అనే వ్యక్తి వద్ద చిట్టీలుగా కట్టారు.గత కొన్ని సంవత్సరాలుగా నార్కట్‌పల్లిలో చిట్టీలు నడుపుతున్న సైదులు,కొందరు పెద్ద మనుషులతో కలిసి ప్లాన్ ప్రకారం చిట్టీదారులకు డబ్బులు ఇవ్వకుండా ఎగ్గొట్టినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. కొందరికి కేవలం 10 శాతం సొమ్ము మాత్రమే ఇచ్చి,మిగతా డబ్బు తర్వాత ఇస్తామని కాగితాలపై సంతకాలు చేయించుకున్నారని వాపోయారు.చాలా మంది బాధితులకు ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా తిరిగి ఇవ్వలేదని కన్నీటిపర్యంతమయ్యారు. మోసపోయిన వారంతా శనివారం నార్కట్‌పల్లి సర్పంచ్ భరత్ కుమార్‌ను కలిసి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. బాధితుల గోడు విన్న సర్పంచ్ భరత్ కుమార్ స్పందిస్తూ, ఈ విషయంపై పూర్తి విచారణ జరిపించి అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.పోలీసులు, రెవెన్యూ అధికారులు వెంటనే జోక్యం చేసుకొని చిట్టీల నిర్వాహకుడు సైదులు, అతనికి సహకరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధితుల సొమ్ము తిరిగి ఇప్పించాలని బాధిత కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి.

# తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలి



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగాలు చేసుకున్న అమరుల కుటుంబాలను ఆదుకోవడంతోపాటు ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టియుజెఏసి రాష్ట్ర నాయకురాలు కోతి మాధవి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని రైతుబజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఈనెల 21న నాగర్‌కర్నూల్ జిల్లా డిండి చింతపల్లిలో తెలంగాణ అమరవీరుల స్మారకస్థూప ఆవిష్కరణ బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు 1200 మంది ప్రాణత్యాగాలు చేసుకున్నారని కానీ ఫలాలు కొందరే అనుభవించారని మండిపడ్డారు. ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల సమస్యలను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రస్తుత ప్రభుత్వం మానిఫెస్టోలో పెట్టి నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతోపాటు పెన్షన్, ఆరోగ్య కార్డులు అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుజెఏసి నాయకులు కె. రాజేంద్రప్రసాద్, పిన్నంపల్లి మురళీ, నల్లెడ రాంరెడ్డి, హాజారి గణేష్, లింగిడి నగేష్, నోముల ఉపేందర్, గోనె విజయమ్మ, కోట వనమ్మ, లక్ష్మమ్మ, దండ దేవిక, సుగుణమ్మ, సంతోష్ పాల్గొన్నారు.

# ఓటర్ నమోదులో పార్టీ కార్యకర్తలే కీలకం..



ప్రజాపక్షం/హాలియా: సర్ ఓటర్ నమోదు ప్రక్రియపై పార్టీ కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి ఓటు నమోదు చేపించాలని బారాస మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సర్ ఓటర్ నమోదు ప్రక్రియపై నియోజకవర్గంలోని బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్‌కు పార్టీ కార్యకర్తలే ప్రధాన ఆయుధమని తెలిపారు. కొత్తగా సర్ ఓటర్ నమోదు ప్రక్రియలో బిఆర్ఎస్ కార్యకర్తలు కీలకంగా వ్యవహరిస్తూ ఓటర్ నమోదు పై ప్రజలకు అవగాహన కల్పించి నమోదు చేపించాలని చెప్పారు.ఈ ఓటర్ నమోదులో బిఎల్ఏల పాత్ర కీలకమైందని మీరు బాధ్యత తీసుకొని విధులపై స్పష్టత కలిగి ఉండి ఈ నమోదును చేయించాలన్నారు. ఈ ఓటర్ నమోదు కార్యక్రమం పై అన్ని గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. ఈనెల 16వ తేదీన హాలియాలోని లక్ష్మీనరసింహా గార్డెన్స్‌లో బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు తోపాటు సర్ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి పాల్గొంటారని ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు.



# ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటా

ప్రజాపక్షం/నార్కట్‌పల్లి: తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన చిట్యాల పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబానికి అండగా ఉంటానని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హామీ ఇచ్చారు.కడారి లింగయ్య యాదవ్ కూతురు,అల్లుడు మరణించడంతో మనవడు జాల శివ చరణ్, మనవరాలు సాయిరాణి అనాథలయ్యారు. ఈ విషయాన్ని చిట్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన మంత్రి పై చదువుల నిమిత్తం సాయిరాణికి ప్రైవేటు కాలేజీలో సీటు ఇప్పించడంతో పాటు ఆ కుటుంబానికి రూ.50,000 ఆర్థిక సాయం అందజేశారు.ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటానని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఊశయ్య గౌడ్, వడ్డే భూపాల్ రెడ్డి, దేవరశెట్టి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సిరి క్రషర్ ఏర్పాటు నిలిపివేయాలి



ప్రజాపక్షం/రామన్నపేట : రామన్నపేట మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన సిరి మెటల్ స్టోన్ క్రషర్ నిర్మాణ పనులను నిలిపివేయాలని సిరిపురం గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం క్రషర్ ఎదురుగా ఏర్పాటుచేసిన అఖిలపక్ష కమిటీ మరియు బాధిత రైతు పోరాట కమిటీ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు.క్రషర్ నిలిపివేయాలని కోరుతూ 70 మంది రైతులు సంతకాల సేకరణ ద్వారా తమకు ఫిర్యాదు చేశారని తెలిపారు. గ్రామపంచాయతీ ద్వారా ఎటువంటి అనుమతులు క్రషరు ఇవ్వలేదని అన్నారు. గ్రామంలో క్రషర్ టిప్పర్ల ద్వారా నిత్యం ప్రాణ సంకటంగా మారిందని అన్నారు. రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఎం.అనూష రమేష్, అఖిలపక్ష నాయకులు ఏళ్ల సంజీవరెడ్డి, కందుల మల్లారెడ్డి, మాజీ ఎంపిటీసీలు పున్న వెంకటేశం, బదుగు రమేష్, పోరాట సమితి నాయకులు కూనూరు రమేష్, గాదె శంకరయ్య, గుంటూరు కృష్ణమాచారి, సంగిశెట్టి మహేష్, బల్గూరి ఉపేందర్ పాల్గొన్నారు.

# నెల రోజుల్లో ప్రారంభోత్సవం చేయాలి



ప్రజాపక్షం/భువనగిరి : వెజ్ అండ్ నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను నెలరోజులలో ప్రారంభోత్సవం చేయాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్ అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని వెజ్ అండ్ నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పట్టణంలో రోడ్డు వెంట ఉన్న వీధి వ్యాపారస్తులకు ఇబ్బంది కలగకుండా ఉండాలని గొప్ప ఆలోచనతో వెజ్ అండ్ నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ఏర్పాటు చేశారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాల కాలం గడిచిపోయిన కూడా ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడం దారుణమ న్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



## బడి ఈడు పిల్లల్ని బడిలోనే చేర్పించాలి

**ప్రజాపక్షం/ఆత్మకూర్(ఎం)** : మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారం బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పారా లీగల్ వాలంటరీ కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ బడి ఈడు పిల్లల్ని బడిలోనే చేర్పించాలని, పనిలో నియమించుకోవద్దని అన్నారు. న్యాయం దృష్టిలో అందరూ సమానులే న్యాయానికి గొప్ప, బీద అన్నా తేడా లేదని అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తుందన్నారు. కోర్టులందు పెండింగ్‌లో ఉన్న కేసుల్లో ఇరుపక్షాలు తమ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మమత, ఆశా కార్యకర్తలు భాగ్యమ్మ, రజిత, పద్మ, షాహిని, అనూష పాల్గొన్నారు.

## ఉపాధి కార్మికులతో, గ్రామ పాలకవర్గం భోజనం



**ప్రజాపక్షం/తుర్కపల్లి** : తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో ఉపాధి హామీ కూలీలను ఆప్యాయతగా కలిసి, వారికి భోజనాలు ఏర్పాటు చేసి,పని ప్రదేశములోనే కలిసి భోజనం చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ కర్రే మాధవి కరుణాకర్ గౌడ్,ఉప సర్పంచ్ ఉదయ్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కార్మికులు పాలక వర్గం చూపిన ఆదరణకు కృతజ్ఞతగా సర్పంచ్, ఉప సర్పంచ్ పాలకవర్గాన్ని సన్మానించారు. గ్రామాభివృద్ధి,ఉపాధి కార్మికుల సంక్షేమం కోసం పాలక వర్గం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొడపాక అక్షిత, మహేష్, పల్లెపాటి అనిల్, గుంటి నాగరాజు, ఫీల్ అసిస్టెంట్ పోతరాజు మాధవి పాల్గొన్నారు.

## ఘనంగా కొండల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/భువనగిరి** : భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పక్కిరు కొండల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కేక్ కట్ చేయించి జన్మదిన శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లంల జంగయ్య, మాజీ పిఏసిఎస్ మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తంగలపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, భువనగిరి పురపాలక కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : పంచాయితీ కార్యదర్శుల ఫెడరేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్‌లో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా గోగుల నాగరాజు, కార్యదర్శిగా కొప్పుల బక్కయ్య, ఉపాధ్యక్షులుగా ఎన్. గంగరాజు, నరేందర్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలుగా శేరిక, సంయుక్త కార్యదర్శులుగా రావుల నరేందర్, గుగులోతు రమేష్, సింగం శ్రీధర్, జేషన్ రాజ్, నిర్వహణ కార్యదర్శులుగా ఎస్‌కె సోందు, నెహ్రూ, కోశాధికారిగా సంతోష్, మీడియా కన్వీనర్‌గా మధు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గోగుల నాగరాజు, శేరిక మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రెండోసారి పట్టణ అధ్యక్ష పదవి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల మధ్య పూర్తి సమన్వయంతో కష్టించి గెలుపుకు కృషికిగాను రెండోసారి పట్టణ అధ్యక్షులుగా తనను నియమించి అధిష్టానం మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు అవకాశం కల్పించిందని పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్ కృతజ్ఞతలు తెలిపేందుకు శనివారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డినీ, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు ఇతర జిల్లా నాయకులతో మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా ఎమ్మెల్యేతో పోచంపల్లి పలు అభివృద్ధి విషయాలపై చర్చించి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు పార్టీ అభివృద్ధి కొరకు పార్టీ పటిష్టత కొరకు పార్టీలో పనిచేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేసే విధంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవ రెడ్డి, కిసాన్ జిల్లా అధ్యక్షుడు మర్రి నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దారెడ్డి వేణుగోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేశం, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, జూలూరు సర్పంచిగా కాసుల అంజయ్య పాల్గొన్నారు.

## మండల ఉప సర్పంచ్‌ల ఫోరం నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/రామన్నపేట** : స్థానిక పట్టణ కేంద్రంలో మండల ఉప సర్పంచుల సమావేశం శనివారం రోజున ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉప సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సుర్కంటి శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప సర్పంచులు అందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల బలోపేతంలో ఉప సర్పంచుల పాత్ర కీలకమైనదని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో రామన్నపేట మండల ఉప సర్పంచుల ఫోరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఫోరం అధ్యక్షుడిగా మోటే రమేష్ను ఎన్నుకున్నారు. అనంతరం మిగిలిన కార్యవర్గ సభ్యులను ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా తీర్వాల అయిలయ్య, నల్ల జయసుధ, ప్రధాన కార్యదర్శిగా సంకబుడ్డి సైదులు యాదవ్, కార్యదర్శులుగా నీల నరసింహ, నడిగోటి పాండు, కోశాధికారిగా మూడుదుడ్ల అనూష, సహాయ కార్యదర్శులుగా చొప్పరి నరసింహ, సందెనబోయిన మహేశ్వరి రవి, బైకాని ఉమ, ప్రచార కార్యదర్శులుగా రమేష్, నన్నూరి ఉపేందర్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా ఆనంద్ చారి



**ప్రజాపక్షం/తుర్కపల్లి** : తుర్కపల్లి మండలంలోని మల్కాపురం,బిల్యా నాయక్ తండాల్లో శనివారం జిల్లా డిసిసి అధ్యక్షులు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దనవత్ శంకర్ నాయక్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులను, మెంబర్లని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మల్కాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులుగా అన్నోజు ఆనంద్ చారి,బిల్యా నాయక్ తండా గ్రామశాఖ అధ్యక్షునిగా గుగులోత్ తరుణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మల్కాపురం గ్రామ సర్పంచ్,మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు సోన్నాయిల రఘు తెలిపారు. మల్కాపూర్ గ్రామశాఖ ఉపాధ్యక్షులుగా సోన్నాయిల కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా మేకల సుధాకర్, కార్యదర్శిగా కనకుంట్ల వర్ధన్, సోషల్ మీడియా కన్వీనర్ ఎలుగుల విక్రమ్ ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడిగా నిమ్మ శేఖర్‌రెడ్డి

**ప్రజాపక్షం/మోటకొండూరు:** తెలంగాణా మలిదశ ఉద్యమకారుల పోరం మోటకొండూర్ మండల అధ్యక్షులుగా ముత్తి రెడ్డిగూడెంనకు చెందిన నిమ్మ శేఖర్ రెడ్డిని ఆ సంఘం రాష్ట్ర అధ్య క్షులు పూస శ్రీనివాస్ నియామక పత్రం అందజేశారు. తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన ముత్తిరెడ్డి గూడెం నాటి రాజకీయ జేఏసీ చైర్మన్ పసు నూరి నర్సింహులు అనారోగ్యంతో బాద పడుతున్నందున నాయకులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీను మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం పోరా డిన ఉద్యమకారులకు తప్పకుండా న్యాయం జరిగేలా కృషి చేస్తా మని, ఉద్యమకారుల హక్కుల సాధన కోసం ఫోరం నిరంతరం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫోరం కోశాధికారి బుడిగె ఐలయ్య, మలి దశ ఉద్యమకారులు జోరుక ఎల్లేష్, చాడ శశిధర్ రెడ్డి, ఆడెపు శ్రీను తదితరులు పాల్గొ న్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడిగా కోరె భిక్షపతి



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం)** : తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులుగా కోరె బిక్షపతి ఎంపికైనట్లు నియామక పత్రాన్ని రాష్ట్ర ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు పూస శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కోరే బిక్షపతి నిధుల్లో నీళ్ల కోసం పోరాటం చేశారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు మేడి రామ నరసయ్య, ఐలయ్య, నరసయ్య పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమ నాయకుడిని పరామర్శ

అనారోగ్యంతో బాధపడుతున్న తెలంగాణ ఉద్యమ నాయకుడు మేడి రామనరసయ్యను తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూస శ్రీనివాస్ పరామర్శించారు.

## టిపిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా గోగుల నాగరాజు

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : తెలంగాణ పంచాయితీ సెక్రటరీస్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా పెన్‌పహాడ్ గ్రామ పంచాయితీ కార్యదర్శి గోగుల నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాగరాజు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న తన తోటి పంచాయితీ కార్యదర్శులకు, సంఘ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## బడుగుల జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : మాజీ రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన వేడకలను ఆయన అభిమానులు, ఆ పార్టీశ్రేణులు శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్ద ఉదయం ప్రయాణికులకు, వీధి వ్యాపారులకు, కూలీలకు అల్పాహారం పంపిణీ చేశారు. అనంతరం కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేడుకల్లో ఆయన కుమారుడు డాక్టర్ జస్వంత్, సోదరుడు బడుగుల శ్రీనివాస్‌లతోపాటు ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





తుంగతుర్తి



నేరేడుచర్ల



పాలకవీడు

# ప్రతీ కాంగ్రెస్ కార్యకర్తా యోధుడిలా పనిచేయాలి

అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా
జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలి
రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే
లక్ష్యంగా పనిచేద్దాం
మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ** :ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని,ఆహక్కును కాపాడుకోవడంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త యోధుడిలా పనిచేయాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు.అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పట్టణంలోని ఎంఎన్ఆర్ గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏల కోసం నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు కీలకమని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై పూర్తి అవగాహనతో పనిచేయాలన్నారు.జూన్ 25 నుంచి ప్రారంభమయ్యే ఇంటింటి సర్వే కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు చురుకుగా పాల్గొనాలని, జూలై 31న విడుదలయ్యే ముసాయిదా ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థి, తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని మంత్రి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న నాయకురాలిని అన్యాయంగా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ ఎస్ఐఆర్ చైర్మన్, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బీఎల్ఏలదే కీలక బాధ్యత అన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను బాధ్యతాయుతంగా,పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నియోజకవర్గ ఎస్ఐఆర్ పరిశీలకులు రామ్‌జీ, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి,డిప్యూటీ మేయర్ అహ్మద్ అష్రఫ్ అలీ అమేర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు జీవితాలను సాహిత్యంలో ఆవిష్కరించిన మేరెడ్డి యాదగిరిరెడ్డి

తెలంగాణ పల్లె సంస్కృతి,రైతు జీవన
పోరాటాలకు అద్దం పట్టిన రచయిత
మేరెడ్డి సాహిత్యం సమాజ చరిత్రకు సజీవ
పత్రిక: డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ** : తెలుగు సాహిత్యంలో రైతు జీవితం,గ్రామీణ సంస్కృతి,అట్టడుగు వర్గాల జీవన వాస్తవాలను సమగ్రంగా ఆవిష్కరించిన రచయితల్లో మేరెడ్డి యాదగిరిరెడ్డి ఒకరని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు,ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి అన్నారు.స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ సాహిత్య అకాడమీ,సృజన సాహితి సంయుక్త ఆధ్వర్యంలో సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్ అధ్యక్షతన నిర్వహించిన మేరెడ్డి యాదగిరిరెడ్డి సాహిత్య సమాలోచలన ముగింపు సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గత ఆరు దశాబ్దాలుగా నిబద్ధతతో కథ, కవిత్వం,బాలసాహిత్యం,మినీ కవిత్వం వంటి అనేక ప్రక్రియల్లో మేరెడ్డి యాదగిరిరెడ్డి విశిష్టమైన సాహిత్య సృజన చేశారని కొనియాడారు.తెలంగాణ గ్రామీణ జీవితాన్ని, రైతుల కష్టసుఖాలను,వ్యవసాయ ఆధారిత సమాజపు వాస్తవాలను ఆయన కథలు అత్యంత సహజంగా ప్రతిబింబించాయని అన్నారు.రైతు జీవితంలోని ఆనందాలు,ఆవేదనలు,సామాజిక మార్పులు,విలువల సంక్షోభం వంటి అంశాలను తన రచనల్లో సమర్థవంతంగా చిత్రీకరించి,సాహిత్యాన్ని ప్రజల జీవితాలకు దగ్గర చేశారని పేర్కొన్నారు.ప్రముఖ నవలా రచయిత శిరంశెట్టి కాంతారావు మాట్లాడుతూ మేరెడ్డి యాదగిరిరెడ్డి తన రచనల ద్వారా అట్టడుగు వర్గాల జీవితాలను సాహిత్య కాన్వాస్‌పై ఆవిష్కరించి సామాజిక స్పృహను పెంపొందించారని అన్నారు.పాలపిట్ట సంపాదకులు గుడిపాటి,ప్రముఖ కథా రచయిత శీలం భద్రయ్య, డాక్టర్ పొట్లబత్తుల రామకృష్ణ,డాక్టర్ ఉప్పల పద్మ ,డాక్టర్ సి.అనిత కుమారి రచనలపై మరింత పరిశోధన జరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాళేశ్వరం శంకరం, అలుగుబెల్లి రామచంద్రారెడ్డి, భూతం ముత్యాలు, వల్లాల అచ్చయ్య పరందాం,బైరెడ్డి కృష్ణారెడ్డి,పున్న అంజయ్య,బోధనం నర్సిరెడ్డి,ఎలికట్టె శంకర్ రావు, ఓరుగంటి పురుషోత్తం, కుకుడాల గోవర్ధన్,డాక్టర్ మొహమ్మద్ హసేన్,డాక్టర్ చింతోజు మల్లికార్జునాచారి,డాక్టర్ పగడాల నాగేందర్, శీల అవిలేను, డాక్టర్ సాగర్ల సత్తయ్య,ముక్కామల జానకిరామ్, మెంతబోయిన సైదులు,దాసరి శ్రీరాములు,బరిగెల శ్రవణ్ కుమార్,బండారు శంకర్, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, జిల్లా మహేందర్, చెరుపల్లి సంధ్య,తరుణోజు భీష్మాచార్య,శ్రీకళా రామ్మూర్తి పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కల్యాణ మహోత్సవం



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి** : మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీవారీజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో శనివారం నిర్వహించిన శ్రీ వేణుగోపాలస్వామి, శ్రీపార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడగా, భక్తుల జయజయధ్వానాలు వేద పండితుల వేదమంత్రాల నడుమ కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించగా, భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారి దివ్య కల్యాణాన్ని తిలకించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన వ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి దంపతులు పాల్గొని స్వామివారికి పట్టువస్త్రలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అభివృద్ధికి భక్తుల సహకారం ఎంతో అవసరమని, ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా సనాతన ధర్మ పరిరక్షణకు కృషి కొనసాగుతుందని వారు పేర్కొన్నారు.కల్యాణ మహోత్సవానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలు,రంగురంగుల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. రాత్రివేళ ఆలయం విద్యుద్దీపాల కాంతులతో మరింత శోభాయమానంగా కనిపించింది. కల్యాణోత్సవం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

## శ్రీవారి వసంతోత్సవం



**ప్రజాపక్షం/భువనగిరి** : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.

## గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా లింగానాయక్ ఎన్నిక



**ప్రజాపక్షం/నల్లగొండ:** తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా ధీరావత్ లింగానాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దేవరకొండలోని సిపిఐ కార్యలయం పర్వతారెడ్డి భవన్‌లో నిర్వహించిన గిరిజన సమాఖ్య మూడవ నల్లగొండ జిల్లా మహాసభల్లో ఈ ఎన్నిక జరిగింది.లింగానాయక్‌ను మరోసారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులపై జరుగుతున్న అన్యాయాలు,భూ ఆక్రమణలు, గిరిజన వ్యతిరేక విధానాలపై ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేపడతామని పేర్కొన్నారు. గిరిజనుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాట పంథాను కొనసాగిస్తానని స్పష్టం చేశారు.తెలంగాణ గిరిజన సమాఖ్యను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసి,గిరిజనుల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభ్యున్నతి కోసం కృషి చేస్తానన్నారు. గిరిజన యువతలో చైతన్యం పెంపొందిస్తూ వారి హక్కుల సాధనకు సమాఖ్యను ఒక బలమైన వేదికగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

## గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** గ్రామాల సమగ్ర అభివృద్ధి మారుమూల పల్లెల్లో సైతం పట్టణాలకు ధీటుగా మౌళిక సదుపాయల కల్పనే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం పని చేస్తోందని రాయినిగూడెం సర్పంచ్, సూర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామాంజీగౌడ్ అన్నారు. శనివారం మండలంలోని రాయినిగూడెం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎఈ కీత కళ్యాణ్, పిఎసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి బల్దూరి సందీప్, మాజీ సర్పంచులు కడప దేవదానం, స్వరూపబిక్షం, శంభయ్య పాల్గొన్నారు.

## ఆర్థిక భరోసా



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ మండలంలోని జర్పుల తండ గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న ఘోర ప్రమాదంలో ఇద్దరు చిన్నారులు బావిలో పడి మరణించిన సంఘటన తీవ్రంగా కలచివేసింది. గ్రామానికి చెందిన జర్పుల శివనాయక్ కుమారుడు జర్పుల రిత్విక్, జర్పుల చంటి కుమారుడు హర్షవర్ధన్ లు అకాల మరణం చెందారనే విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్‌నాయక్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శనివారం బాధిత చిన్నారుల ఇంటికి వెళ్లిన కిషన్‌నాయక్ వారి కుటుంబాలను పరామర్శించి సంతాపాన్ని తెలిపి, వారికి ధైర్యాన్ని, భరోసా కల్పించారు. అనంతరం బాధిత కుటుంబాలకు తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ గోపాల్‌నాయక్, మాజీ సర్పంచ్ జైహింద్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి రవీందర్, ఇద్దయ్య, వాగ్య, సత్తిరెడ్డి, సంతోష్, అల్వాల్‌రెడ్డి, రమేష్ ఉన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయవద్దని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,రీజినల్ మేనేజర్ పద్మ బాబు గౌడ్ సూచించారు. రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శనివారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజినల్ బిజినెస్ ఆఫీస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్‌జి కళాశాల, మేకల అభినవ్ స్టేడియంతో పాటు దేవరకొండ,మిర్యాలగూడ పట్టణాల్లో ప్రజలు వాకింగ్ కోసం వినియోగించే ప్రభుత్వ కళాశాల మైదానాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ అవగాహన కార్యక్రమంలో 18 శాఖల నుంచి సుమారు 70,80 మంది సిబ్బంది, బ్రాంచ్ హెడ్స్,ఆర్‌బిఓ సిబ్బంది,మేనేజర్, హెచ్‌ఆర్, చీఫ్ మేనేజర్ పాల్గొని వినియోగదారుల కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ వెంకటేశ్వరరావు, కే సితీజ్, శర్మ, బ్యాంక్ సిబ్బందితో అధికారులు ఉన్నారు.